TELTEL/2016/69862

# జనం పవర్

తెలుగు దినపత్రిక

సంపుటి: 10 | సంచిక:57 | వెల:05

24-07-2025, గురువారం




EDITOR:
BANDARI MARUTHI



# కౌలు రైతులకు కన్నీళ్లేనా?

**కాంగ్రెస్ హామీలు గాలికొదిలినట్టేనా?**

**కౌలు రైతులకు రూ. 15 వేలు ఇస్తామంటూ కాంగ్రెస్ హామీ**

**ప్రస్తుతం పట్టా రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం**

**తెలంగాణలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్టు అంచనా..!**

**జనం పవర్, హైదరాబాద్ :**

తెలంగాణలో కౌలు రైతులు తమ కన్నీళ్లను తుడుచుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఎన్నికల సమయంలో 'రైతు భరోసా' ద్వారా కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పక్కనపెట్టినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం పట్టాదార రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం అందుతుండగా, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు నిరాశతో అట్టడుగున నలిగిపోతున్నారు.

**కౌలు రైతుల సంఖ్య, వారి ఆవేదన**

జాతీయ నమూనా సర్వే సంస్థ 2013 నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా సుమారు 2.13 కోట్ల మంది కౌలు రైతులు ఉన్నారు, వీరు దాదాపు 10.66 మిలియన్ హెక్టార్ల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. తెలంగాణలో రైతు స్వరాజ్య వేదిక (RSV) 2022 సర్వే ప్రకారం, రాష్ట్రంలో ప్రతి మూడో రైతు (36%) కౌలు రైతే, ఇది ఎన్ఎస్ఎస్ వో అంచనా (17.5%) కంటే రెట్టింపు.

..మిగతా 2లో



# తెలంగాణలో నిషేధాజ్ఞలు

**ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు**

**ఆందోళనలు చేస్తే విద్యార్థులకు మెమోలు ఇస్తారా?**

**గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మర్చారు**

**మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు**

**జనం పవర్, హైదరాబాద్ :**

ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు. గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం

..మిగతా 2లో



## ఇంజినీరింగ్ తొలి దశ కౌన్సిలింగ్ పూర్తి.. 59,980 మంది సెల్ఫ్ రిపోర్టింగ్

2



# మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి లాభాలు

**పేద మహిళలకు ఎంతో ఉపయోగకరం**

**కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ బలోపేతం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**జనం పవర్, హైదరాబాద్ :**

తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తెచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా

..మిగతా 3లో



# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

**వాతావరణశాఖ హెచ్చరిక**

**జనం పవర్, హైదరాబాద్ :**

బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇది గురువారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్ తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో మరో మూడురోజులు

..మిగతా 3లో







Contact: 96181 81112,



# భారత్, పాక్ కాల్పుల విరమణ చేయించింది ఎవరు?

**తానే చేయించానని ట్రంప్ 25 సార్లు చెప్పుకున్నాడు**

**దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఏమిటి?**

**ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని ఎందుకు ఖండించలేదు**

**ఆపరేషన్ సిందూర్ పై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలి**

# నాకు మంత్రి పదవి కంటే ప్రజలే ముఖ్యం

**అందుకే మునుగోడును వీడలేదు**

**ఎల్బీనగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు**




2



2

## హైదరాబాద్ లో భారీగా డ్రగ్స్ పట్టివేత

# జెలెన్ స్కీకి వ్యతిరేకంగా భారీ ఆందోళనలు



## కీవ్ లో భారీ ఆందోళనలు

**జనం పవర్, హైదరాబాద్ :**

అవినీతి నిరోధక సంస్థలను బలహీనపర్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఫలితంగా ఆ దేశ రాజధాని కీవ్‌లో భారీ ఆందోళనలు మొదలయ్యాయి. ఇటీవల అధ్యక్షుడు దేశంలోని యాంటీ కరెప్షన్ బ్యూరోను బలహీన పర్చే

..మిగతా 2లో



## నువ్వు బచ్చాగాడివి

3

**బిహార్ సీఎం నితీశ్ కుమార్**

**ప్రతిపక్ష నేతపై తీవ్రస్థాయిలో ఫైర్**

**ఓటరు జాబితా సవరణపై అసెంబ్లీలో చర్చ**